## బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు



నాగల్‌కొండ గ్రామంలో సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

నార్నూర్, డిసెంబర్ 3 : ఆసిఫాబాద్ ఎమ్మెల్యేగా కోవలక్ష్మి విజయం సాధించిన నేపథ్యంలో మండలంలోని నాగల్‌కొండ గ్రామంలో మైనార్టీ నాయకులు, యువకులు పటాకలు కాలుస్తూ ఆదివారం సంబురాలు చేసుకున్నారు. ఎమ్మెల్యే కోవలక్ష్మికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## శ్రీకాంతాచారికి నివాళి



శ్రీకాంతాచారి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కవులు

భీంపూర్, డిసెంబర్ 3 : తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతాచారిని ఎప్పటికీ చిరస్మరణీయులేనని తెలంగాణ రచయితల వేదిక ప్రతినిధి బాలసాని నారాయణగౌడ్ గుర్తు చేశారు. ఆదివారం కవులు,రచయితలతో కలిసి ఆదిలాబాద్ బస్టాండు సమీపంలో శ్రీకాంతాచారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కవులు భూమన్న, బ్రహ్మ శ్రీనివాస్, లింగయ్య,క్రాంతికుమార్, సత్యనారాయణ, దేవీదాస్, రమేశ్, శశికాంత్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేస్తా



ఎమ్మెల్యేగా సర్టిఫికెట్ అందుకుంటున్న పాయల శంకర్

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 3: ఆదిలాబాద్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొందిన పాయల శంకర్ ఆదివారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి స్రవంతి, సాధారణ పరిశీలకుడు నితిన్ కే పాటిల్ కలిసి సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా పాయల శంకర్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు తనను ఎంతో కష్టపడి గెలిపించారని వారి శ్రమను వృథా చేయకుండా అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.

## బీజేపీ విజయం

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 3 : శాసనసభ ఎన్నికల్లో ఆదిలాబాద్ ఎమ్మెల్యేగా పాయల శంకర్ గెలుపొందడంపై బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం జిల్లా కేంద్రంలోని టీటీడీసీ పోలింగ్ కౌంటింగ్ కేంద్రం వద్ద సంబురాలు చేసుకున్నారు. అలాగే ఆదిలాబాద్‌లోని శాంతినగర్ కాలనీలో ఆయన ఇంటి వద్ద బీజేపీ శ్రేణులు, అభిమానులు తరలివచ్చి బ్యాండ్ మేళాల మధ్య నృత్యాలు చేశారు.



సంబురాలు చేసుకుంటున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు



ఇచ్చోడ: సిరికొండలో సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు



తాంసి: తలమడుగు మండలం రుయ్యాడి గ్రామంలో మిఠాయిలు తినిపించుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

# బోథ్‌లో మళ్లీ కారు జోరు

- ఎమ్మెల్యేగా జాదవ్ అనిల్ అఖండ విజయం
- విజయోత్సవాల్లో బీఆర్ఎస్ శ్రేణులు

ఇచ్చోడ, డిసెంబర్ 3 : అసెంబ్లీ ఎన్నికల్లో బోథ్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించింది. ఎమ్మెల్యేగా జాదవ్ అనిల్ భారీ మెజార్టీతో గెలుపొందడంపై మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పటాకలు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ర్యాలీ తీశారు.

**సిరికొండలో..**

సిరికొండతో పాటు సోంపెల్లి, పొన్న, సుంకిడి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు పటాకలు కాల్చి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కౌఠ(బీ)లో..**

బోథ్, డిసెంబర్ 3 : శాసనసభ ఎన్నికల్లో బోథ్ ఎమ్మెల్యేగా జాదవ్ అనిల్ ఘన విజయం సాధించడంతో ఆదివారం కౌఠ(బీ) గ్రామంలోని బస్టాండ్ ఎదుట యువకులు పటాకలు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెండి సోమేశ్వర్, యువకులు పాల్గొన్నారు.

**బజార్‌హత్నూర్‌లో..**

బజార్‌హత్నూర్, డిసెంబర్ 3 : మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పటాకలు కాల్చి మిఠాయిలు పంచిపెట్టి సంబురాలు చేసుకున్నారు. అంతకుముందు ప్రధానవీధుల గుండా బ్యాండుమేళాలతో ర్యాలీ తీశారు. అలాగే మండలంలోని దేగామ, గిర్నూర్, భూతాయి, టెంబి, పిప్పిరి గ్రామాల్లో సంబురాలు హోరెత్తించారు. కార్యక్రమంలో నాయకులు చట్ల వినిల్, ఉద్ధోవ్, సూదినందు, చట్ల ఉత్తమ్, భోజన్న, జానార్దన్, పాటిల్, శ్రీనివాస్, రాములు, సల్మన్ తదితరులు పాల్గొన్నారు.

సొనాల, డిసెంబర్ 3 : సొనాలలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు డప్పుచప్పుళ్లతో విజయోత్సవ సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ తుల శ్రీనివాస్, ఎంపీటీసీలు జమున-రాజేశ్వర్, సునీత-రోహిదాస్, మహేందర్, సర్పంచ్‌లు సదానందం, సకారాం, రాందాస్, పూజ-సంగ్రామ్, నాయకులు నరేందర్, సోమన్న, అమృత్‌రావ్, అభిలాష్, సుధీర్ రెడ్డి, హరీశ్, సుగుణాకర్, ఈశ్వర్, సంతోష్, జాదవ్ కృష్ణ, సచిన్, శ్రీకాంత్, రాజన్న, శంకర్ పాల్గొన్నారు.



తాంసి: ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న జడ్పీటీసీ తాటిపల్లి రాజు

తాంసి, డిసెంబర్ 3 : శాసనసభ ఎన్నికల్లో బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా జాదవ్ అనిల్ గెలుపొందడంతో మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే జాదవ్‌అనిల్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తాటిపల్లి రాజు, ఎంపీపీ సురకుంటి మంజులాశ్రీధర్ రెడ్డి, సర్పంచ్‌లు స్వప్న రత్న ప్రకాశ్, కేమ సదానందం, గంగుల వెంకన్న, తూర్పుబాయి యశ్వంత్, అండె అశోక్, అలాలి జ్యోతి నర్సింగ్, కుంట సరిత కేశవ్ రెడ్డి, మునేశ్వర్ భరత్, బీఆర్ఎస్ నాయకులు లింగారెడ్డి, లక్ష్మీపతి, సిరిగిరి దేవేందర్, చంద్రయ్య, ముచ్చ రఘు, మల్లయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ధనుంజయ్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు దయానంద్, కార్యకర్తలు పాల్గొన్నారు.



నేరడిగొండ: నృత్యాలు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

**తలమడుగు మండలంలో ..**

తాంసి(తలమడుగు), డిసెంబర్ 3 : తలమడుగు మండలంలో బీఆర్ఎస్ నాయకులు సంబురాలు చేసుకున్నారు. ఎమ్మెల్యేగా జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించడంతో ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సంజీవ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తోట వెంకటేశ్, చింతలపెల్లి దేవారెడ్డి, రవికాంత్ యాదవ్, బోథ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్ కుమార్, ఉపసర్పంచ్ కరుణాకర్ రెడ్డి, కాకర్ల ప్రశాంత్, జై భారత్ రెడ్డి, చిన్నాన్న, దేవీదాస్ తిరుపతి, మున్న, రాజు, చందు, అక్షయ్, నిమ్మల సుదర్శన్ రెడ్డి, గంగాధర్, గోక ప్రకాశ్ రెడ్డి, బాదుర్ నర్సింహులు, జువ్వాక నర్సింహులు పాల్గొన్నారు.

**నేరడిగొండలో..**

నేరడిగొండ, డిసెంబర్ 3 : నేరడిగొండ మండలంలో బీఆర్ఎస్ శ్రేణులతో పాటు ప్రజలు సంబురాలు చేసుకున్నారు. మహిళలు నృత్యాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, వైస్‌ఎంపీపీ మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, సర్పంచ్ పెంట వెంకటరమణ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాబ్లే నానక్ సింగ్, మాజీ జడ్పీటీసీ సయ్యద్ జహీర్, సీనియర్ నాయకులు గాదె శంకర్, చంద్రశంకర్, చంద్రశేఖర్ యాదవ్, ఉపసర్పంచ్‌లు దేవేందర్ రెడ్డి, ఫయాజ్ పాల్గొన్నారు.



బోథ్ : కౌఠ(బీ) గ్రామంలో...



సొనాల : సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు



బజార్‌హత్నూర్: మిఠాయిలు పంచిపెడుతున్న నాయకులు